

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 238 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 25, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న నాయకులు

సీఎం అంటే ధైర్యం "మరి" నాయకులంటే

శాంతి భద్రతలకు విఘాతం తలపెడుతున్న శాసనసభ్యులు

ప్రజలను వేధిస్తున్న శాసనసభ్యులు

అక్రమంగా కేసులు పెడుతూ ప్రభుత్వంపైని కక్ష పెంచుతున్నారు

సీఎంకు లేని బెడద శాసనసభ్యులకు ఎందుకు

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న సీఎం

సీఎం పేరును బద్నానమ్ చేయడం కోసమే నాయకుల తాపత్రయమా..

ఉన్నతాధికారులను దేశానికి ఆదర్శంగా మలుస్తున్న హెూం శాఖ మంత్రి పనితీరు.

కింది స్థాయి అధికారులను అక్రమ కేసులు కట్టాలని వేధిస్తున్న నాయకులు.

చెప్పినట్టు వినకుంటే పోస్టింగులు తీసేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

ఎమ్మెల్యేలు ఇచ్చే లేఖలతో పోస్టింగులు వస్తున్నాయని

భయపడుతున్న సిఐలు

నిజాయితీపరులైన సిఐలకు కూడా తప్పని నాయకుల వేదనలు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగడానికి ప్రధాన కారణం నాయకుల తీరేనంటూ డాక్టర్ బరిగెల శివ ప్రజా ప్రతినిధుల స్వభావాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. శాసనసభ్యులు శాంతిభద్రతలను రక్షిస్తున్నామంటూ ప్రజలపై కక్షగడుతున్నారని నాయకుల కక్ష సాధింపులకు స్టేషన్స్ స్థాయి అధికారులైన సిఐలు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నట్లు గుర్తుకు చేశారు. పలు సందర్భాల్లో సిఐలు నాయకుల తాకిడి తట్టుకోలేక పోలీసు ఉన్నతాధికారుల వద్దకువెళ్ళి బోరున విలపిస్తూ పోస్టింగులు చేయలేమంటూ బదిలీల కోసం అర్జి పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. శాసనసభ్యులు ఏది చెబితే అది చేయాలనే హుకుం జారీ చేస్తున్నట్లుగా నాయకుల స్వభావం అధికారులపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. భూకబ్జాలకు సంబంధించిన కేసులలో

- మిగతా 2లో..








## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పండగ వాతావరణం

ఓ వైపు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు..మరోవైపు టీచింగ్ ఫాకల్టీకి ప్రమోషన్లు

ఇటీవలే 44 మంది ప్రొఫెసర్లకు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా పదోన్నతి

మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ టీచింగ్ హాస్పిటల్ల సూపరింటెండెంట్లుగా వారికి పోస్టింగ్స్

మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో వేగం పెంచిన అధికారులు



## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే

రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు

రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం

రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ

ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

2



## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

భద్రాచలం,జూలై24(జై భీమ్ న్యూస్):


తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

## మంత్రి ఆదేశాలతో ముందస్తుగా

మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాలతో ఉస్మానియా హాస్పిటల్‌లో పర్యటించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ కుమార్

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ రాకేశ్ సహాయ్‌తో కలిసి వార్డుల్లో పర్యటించి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన కమిషనర్ మెడిసిన్,టెస్టింగ్ కిట్స్ ఇతర రికార్డులను పరిశీలించిన కమిషనర్ గతేడాదితో పోలిస్తే ఫీవర్ ఓపీ నార్మల్‌గానే ఉందని, ఇన్‌పేషెంట్ల సంఖ్య కూడా తక్కువగా ఉందని వివరించిన డాక్టర్లు వార్డులు,వాష్ రూమ్‌ల పరిశుభ్రతపై మరింత శ్రద్ధ పెట్టాలని సూపరింటెండెంట్, ఆర్ఎంవోలకు సూచించిన కమిషనర్ పేషెంట్లకు అందించే భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని,నాణ్యత తగ్గితే డైట్ కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు.



## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్):

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు– వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభ సైతం మధ్యాహ్నానికి వాయిదా పడింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా ఎలాంటి కార్యక్రమాలు సాగలేదు.

# శాంతి భద్రతలకు “భంగం” కలిగిస్తున్న నాయకులు

మొదటి పేజీ తరువాయి

శాంతి భద్రతలకు “భంగం” కలిగిస్తున్న నాయకులు

పోలీస్ అధికారులను భయంకరంగా వాడుకుంటూ ఊహించని స్థాయిలో సామాన్యులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు.కేసులు కడితే నిలబడవని తెలిసినప్పటికిని సామాన్యులపై బెదిరింపుల కోసం శాసనసభ్యులే బలవంతపు కేసులు కట్టిస్తున్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హోం శాఖ మంత్రి హోదాలో రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ శాంతిభద్రతలను కట్టుదిట్టం చేస్తూ ప్రజలను పరిరక్షించే క్రమంలో తీవ్రంగా శ్రమిస్తూ తాపత్రయపడుతున్నప్పటికిని శాసనసభ్యుల ఒంటెద్దు పోకడలతో హోం శాఖ బద్నానం పాలవక తప్పడంలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న తప్పుడు కేసులు,దుబారా కేసులు క్రైమ్ కేసులు క్రిమినల్ కేసులకు ప్రధాన సూత్రధారులు శాసనసభ్యులే నన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు సైరన్ జీపులతో రోడ్లమీద విపరీతమైన రవాణా పరమైన అసౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు.కేసులు కట్టే విషయాలలో సరియైన సమాధానంతో బదులిస్తున్న పోలీస్ అధికారులను శాసనసభ్యులు ఏ మాత్రం పట్టించుకోకుండా కేవలం శాసనసభ్యుల అనునాయుల స్వార్ధం కోసం సామాన్యులపై కేసులు కట్టాల్సిందే అంటూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ్యులు చేస్తున్న కార్యక్రమాలలో ఏ విధమైనటువంటి పరిణీతిరూపాలు కొనసాగిస్తున్నారో రాష్ట్ర ఇంటలిజెన్స్ వ్యవస్థ హోం శాఖ మంత్రికి ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో చేరవేస్తున్నప్పటికిని మితిమీరిన పని ఒత్తిడితో శాసనసభ్యులను మందలించలేకపోతున్నారని ప్రజల బాధను వ్యక్తపరిచారు.మొన్నటికి మొన్న బోనాల పండుగ సందర్భంలో కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ వాహనాన్ని యువకులు అడ్డుపడ్డారని ఓయూ పీఎస్లో స్వయంగా కేసు పెట్టించిన దాఖలాలను చూస్తున్నామన్నారు.ఒక శాసనసభ్యుడు అయ్యుండి ప్రాణభయం ఉందంటూ యువకులు బెదిరించారంటూ కేసులు పెట్టడం వల్ల సమస్య పరిష్కారం అవుతుందా అంటూ నిలదీశారు.మెదక్ ఎమ్మెల్యే రోహిత్ నడిరోడ్డుపై వాహనం పెట్టుకొని కార్యకర్తలతో పోలీస్ అధికారులు ఇక్కడికి పిలిపించండి అంటూ హంగామా చేసిన విధానం ఇప్పటికి మరిచిపోలేమన్నారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రజలపై దురుసుగా మాట్లాడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈ విధంగా ఒక్కొక్కరిగా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ప్రతి శాసనసభ్యుడు ఏదో కోణంలో ప్రజలను వేధింపులకు గురి చేస్తూ అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారన్నారు.గమ్మత్తైన విషయం ఏమిటంటే కేసులు కట్టిన పోలీసు అధికారులు బాధితులను స్టేషన్ లో నుంచి పిలిపించి ఎమ్మెల్యేలను కలవమని సూచనలు ఇస్తుండడం భరించరాని సిగ్గు కరంగా ఉందన్నారు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి అంత పెద్ద స్థాయిలో ఉండి ఎలాంటి భయం లేకుండా, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఎలాంటి జడియ పాటు లేకుండా,సామాన్య ప్రజలకు ఎలాంటి ఆపాయాలను తలపెట్టకుండా సామాన్య ప్రజల రక్షణ కోసం శాంతి భద్రతలను కట్టుదిట్ట పరుస్తూ పోలీస్ ఉన్నతాధికారుల నుండి మొదలుకొని కిందిస్థాయి పోలీస్ వ్యవస్థకు శాంతి భద్రతల విషయంలో ఎక్కడ తగ్గకుండా ప్రజారక్షణను ప్రజా విశ్వాసాన్ని బలపరుస్తూ బలోపేతం చేస్తుండగా శాసనసభ్యులు మాత్రం దానికి పూర్తి భిన్నంగా సామాన్య వ్యక్తులతో విభేదాలు ఉన్నాయని రాజకీయ వైరుధ్యాలు ఉన్నాయని నాయకుల కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని విపరీతమైన కేసులు కట్టిస్తూ సామానుల పాలిట శత్రువులుగా తయారవుతున్నారన్నారు. అలా భావిస్తే సీఎం రేవంత్ రెడ్డి తలపెడుతున్న కార్యక్రమాలను సోషల్ మీడియాలో గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని అనేకమంది అల్లరి మూఖలు అసభ్యకరంగా చిత్రీకరిస్తూ సమాజాన్ని తప్పుతో పట్టిస్తున్నప్పటికిని చివరకు తన కుటుంబ సభ్యులను సైతం తప్పుడు పదజాలాలతో దూషిస్తున్నప్పటికిని ఎవరిని ఏమాత్రం శిక్షించని హోం శాఖ మంత్రి ప్రజల పట్ల పోలీసుల పట్ల శాంతిభద్రతల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తత ప్రదర్శిస్తుంటే.శాసనసభ్యులు మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించుటలో స్థాయికి మించిన కుట్రలను పన్నుతున్నారన్నారు.సీఎంకు లేని భయం నాయకులకు ఎందుకంటు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందిన్నారు.రాష్ట్ర శాంతి భద్రతలను రక్షించే పనిలో బాధ్యతగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ప్రజా ప్రతినిధులను ఎలాగైనా కట్టడి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సైరన్ మోతతో ప్రజలను తీవ్రంగా భయపెట్టిస్తున్నారని అదేమిటని ప్రశ్నిస్తున్న సామాన్యులపై అక్రమంగా కేసులు పెట్టిస్తూ హోంశాఖ పరువు తీస్తున్నారన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో నిత్యం సమావేశాలు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజల వైపు ఉంటున్న సీఎంకు. స్థానిక పోలీస్ అధికారులతో సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎమ్మెల్యేలకు మధ్య శాంతి భద్రతల రక్షణ విషయంలో ఎంతో తేడా కనిపిస్తుంది అన్నారు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కేసులు పెట్టి వేధిస్తున్న ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా కట్టడి చేయాలన్నారు.ఎమ్మెల్యేలు చెప్పిన భూకబ్జాల పనులు చేయకుంటే పోలీస్ అధికారుల పోస్టింగులు ఉండటంలేదన్నారు. శాసనసభ్యుల తీరు పట్ల ఏమాత్రం సంతృప్తిగా లేని ప్రజలు. గ్రామస్థాయి పాలనను కూడా సీఎం చూసుకోవాలనే స్థాయికి శాసనసభ్యులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.పగలు ప్రతికారాలు పెంపొందించడానికి శాసనసభ్యులు రాజకీయాల్లో కొనసాగుతున్నట్లుగా నేటి రాజకీయ పరిస్థితులు తెలియజేస్తున్నాయన్నారు. హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డి మొఖం చూసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారన్న సంగతిని శాసనసభ్యులు ఎవరు మర్చిపోవద్దన్నారు. నడిరోడ్లపై వాహనాలు ఆపి ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్లపై పోజులు కొడుతున్న నాయకులను శాసనసభ్యులను ఏమనాలన్నారు.. పోరంబోకుల్లా పోజులు కొడుతూ గ్యాంగులను పెట్టుకుని రోడ్లపైకి సీఐలను పిలిపించుకుంటూ సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మొన్నటిదాకా మూలకున్న నాయకులు నేడు పదవులు రాగానే సీఎం కన్నా ఎక్కువగా వాళ్లే గొప్ప అనే విధంగా విర్రవీగుతున్నారన్నారు. పలుమార్లు సీఎం మందలించిన బుద్ధి మార్చుకొని ఎమ్మెల్యేలు చాలామంది కలరన్నారు. మేము లెటర్స్ ఇస్తే పోస్టింగ్లు వస్తాయనే సాకుతో నిజాయితీ గలిగిన పోలీస్ అధికారులను సైతం వంచించి వాడుకుంటున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన పోలీసు అధికారులు నాయకుల ఒత్తిళ్ళ మధ్య నలిగిపోతున్నారు. శాంతి భద్రతలు అదుపుతప్పడానికి శాసనసభ్యుల ఒత్తిల్లె కారణమన్నారు. అంగరక్షకులను పెట్టుకొని సామాన్యులు అడ్డుపడుతూ దాడులు చేస్తున్నారని కేసులు పెడుతున్నారన్నారు. సామాన్యుల ఉసురు పోసుకోలేనిదే శాంతింపలేనంత కోపంగా ప్రజలపై అక్కాసు వెళ్లగక్కుతున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి హోంశాఖకు భారంగా తయారవుతున్నారన్నారు. ప్రమాణ స్వీకారాన్ని ఆత్మగౌర సాక్షిగా అంగీకరించి అసెంబ్లీ బయట అడుగుపెట్టగానే ప్రమాణాలను అన్ని పక్కనపెట్టి ప్రజలపై పగను పెంచుకుంటున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో విచ్చలవిడిగా నమోదవుతున్న అక్రమ కేసులకు అధికారుల ఒత్తిల్లే కారణమన్నారు. శాంతి భద్రతలను రక్షించలేని శాసనసభ్యులు రాజీనామాలు చేయాలన్నారు. పగలు ప్రతీకారులతో ప్రజలను వేధిస్తూ పోతున్నారంటూ వాటి ఫలితం రానున్న కాలంలో పదవులు ఊడిపోగలవు జాగ్రత్త అంటూ ప్రజల తరపున హెచ్చరించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం





**దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే**

**రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు**

**రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం**

**రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ**

**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పండగ వాతావరణం

**ఓ వైపు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు..మరోవైపు టీచింగ్ ఫాకల్టీకి ప్రమోషన్లు**

**ఇటీవలే 44 మంది ప్రొఫెసర్లకు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా పదోన్నతి**

**మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ టీచింగ్ హాస్పిటళ్ల సూపరింటెండెంట్లుగా వారికి పోస్టింగ్స్**

**మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో వేగం పెంచిన అధికారులు**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**



తాజాగా,అసోసియేట్ ప్రొఫెసర్లకు,ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు కల్పించిన ప్రభుత్వం 33 స్పెషాలిటీ విభాగాల్లో 309 మందికి ప్రమోషన్లు ప్రమోషన్లు పొందిన వారికి పోస్టింగ్స్ ఇస్తూ జీవోలు విడుదల.మెడికల్ కాలేజీల్లో తీరనున్న ప్రొఫెసర్ల కొరత త్వరలో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు ఇవ్వనున్న సర్కార్ ఇటీవలే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ..మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపిన ఆర్థిక శాఖ మెడికల్ కాలేజీల అభివృద్ధి, ఫాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇటీవల ప్రశంసించిన నేషనల్ మెడికల్ కమిషన్ ఒక్క సీటుకు కూడా కోత పెట్టకుండా,ఒక్కరూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించిన ఎన్ఎంసీ.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలకమలుపు

**ఫోన్ ట్యాపింగ్ నిందితుడు శ్రవణ్రావు విచారణ**

**తనకేమీ తెలియదని విచారణలె చెప్పిన శ్రవణ్ రావు**

**విజయవాడ,జూలై24(జై భీమ్ న్యూస్):**

లిక్కర్ స్కాం కేసులో నిందితులని తెలియదని సిట్ ముందు శ్రవణ్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చారు.లిక్కర్ స్కాం నిందితులకు శ్రవణ్‌రావు ఎందుకు ఆశ్రయం కల్పించారు. ఎవరి మెప్పుకోసం నిందితులకు ఆశ్రయం కల్పించారని సిట్ అధికారులు ప్రశ్నించారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో గురువారం విజయవాడలోని సిట్ ఆఫీస్‌కు తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్‌రావు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం ఇచ్చాడని అధికారుల విచారణలో తేలడంతో నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన సిట్ ఆఫీసుకి వచ్చారు. అయితే మూడు గంటలుగా శ్రవణ్‌రావుని సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. దుబాయ్‌లో లిక్కర్ స్కామ్ నిందితులకు రెండు నెలల పాటు- శ్రవణ్‌రావు ఫ్లాట్‌లో ఉన్నట్లు- గుర్తించారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు ఆశ్రయం ఇవ్వడంపై శ్రవణ్‌రావుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిట్ అధికారుల విచారణలో శ్రవణ్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం కల్పించినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. కిరణ్ కుమార్‌రెడ్డి, సైఫ్, అహ్మద్, వరుణ్ కుమార్, శివకుమార్, సైమన్, ప్రసన్, ప్రద్యుమ్నా, అవినాష్ రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఎలా పరిచయం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు సిట్ అధికారులు. ఓ స్నేహితుడి ద్వారా పరిచయమని తెలిపారు శ్రవణ్‌రావు. ఆశ్రయం ఎందుకు కల్పించారని శ్రవణ్‌రావుని ప్రశ్నించారు సిట్ అధికారులు. అయితే ఈ విషయంలో మౌనంగా ఉండిపోయారు శ్రవణ్‌రావు. లిక్కర్ కేసులో వాళ్లు నిందితులు తెలుసా అంటూ శ్రవణ్‌రావుని నిలదీశారు. అయితే ఈ విషయం తనకు తెలియదని శ్రవణ్‌రావు బదులు ఇచ్చాడు. ఈ కేసులో కీలక నిందితులని తెలిసినా ఆశ్రయం ఇచ్చారా అంటూ మరోసారి ప్రశ్నించారు సిట్ అధికారులు. ఎవరి కోసం, ఎందుకోసం ఈ ఆశ్రయం కల్పించారని ప్రశ్నల వర్షం కురిపించారు. సిట్ ప్రశ్నలకు శ్రవణ్‌రావు సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. అయితే, శ్రవణ్‌రావు సిట్ విచారణలో ట్విస్ట్ నెలకొంది. శ్రవణ్‌రావు సాక్షి మాత్రమేనా?నిందితుడా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితులకు దుబాయ్‌లో ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పించాడా? ఉద్దేశపూర్వకంగా కల్పిస్తే ఈ కేసులో నిందితుడిగా చేరుస్తారా? అనే సందేహాలు వస్తున్నాయి.

# 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు

**పెట్టుబడులే లక్ష్యంగా సిఎం పర్యటన**

**అమరావతి,జూలై24(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు- ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టు-బడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టు-బడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ-, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టు-బడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ- కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు. ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టు-బడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టు-బడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ- కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్-టె-క్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# సంపాదకీయం

## డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

**గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం**
**49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు**

**మాస్కో,జూలై24(జై భీమ్ న్యూస్):**

రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధరించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్లైన్కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

**మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే**

**న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్):**

2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులసు జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రెన్లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆఆా దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

**ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు**

**ముంబయి,జూలై24(జై భీమ్ న్యూస్):**

మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

## ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత



**మధురై,జూలై24(జై భీమ్ న్యూస్):**

మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85)గురువారం మరణించారు. 1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని బోస్టన్కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసముద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్):**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు

**తప్పులను కప్పిపుచుకునేందుకు సిఎంపై నిందలా**
**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

**గతంలో ధర్నా చేసిన సందర్భంగా కేసు నమోదు**

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్):**

మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్ -టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మానవ అక్రమ రవాణాకి పాల్పడిన వారికీ కఠిన చర్యలు తప్పవు







**జిల్లా కోఆర్డినేటర్ తోట శిరీష**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఖాజిపేట రైల్వే స్టేషన్ లో వాళ్ల అక్రమ రవాణ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవాన్ని (జూలై 30) పురస్కరించుకొని, జులై 1వ తేదీ నుండి 30 వ తేది వరకు అన్ని రైల్వే స్టేషన్లలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కాజీపేట రైల్వే స్టేషన్ లో షేర్ స్వచ్ఛంద సంస్థ యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ భాగంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టింది. ప్లాట్ ఫారంలు, రైళ్లలో ప్రయాణిస్తున్న వారికి పాంప్లెట్లు పంపిణీ చేసి మానవ అక్రమ రవాణా వలన కలిగే నష్టాలు, పాల్పడిన వారికి విధించబడే శిక్షల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఒక పెద్ద క్రైమ్ గా మారింది. ఇది వ్యాపారంగా కూడా రూపాంతరం చెందింది. ముఖ్యంగా యువతీ యువకులను ఏజెంట్ల ద్వారా ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారికి చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవు అన్నారు. రైళ్లల్లో అనుమానాస్పదంగా చిన్నారులను తీసుకెళ్తున్నారు కనిపిస్తే వెంటనే 1098 గాని 1800 1027 222 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్పిఎఫ్ సిఐ సి. చటర్జీ, ఏఎస్ఐ శ్రీనివాస్ కానిస్టేబుల్ వెంకన్న, కమిటీ సోషల్ మొబిలైజర్ జ్ఞానేశ్వరి, జమున, చామంతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో నాలుగు ఇన్స్పెక్టర్ అని బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ఎన్.కరుణాకర్ సిసిఆర్బి నుండి మట్టెవాడ పోలీస్ స్టేషన్, టి. గోపి మట్టెవాడ నుండి వి. ఆర్, కె. సుజాత షీ టీం నుండి వరంగల్ ట్రాఫిక్, కె. రామకృష్ణ వరంగల్ ట్రాఫిక్ నునుండి వి. ఆర్ కు బదిలి అయ్యారు.

## వేలేర్ వెటర్నల్ మార్పిడిటీ క్లినిక్‌ను సందర్శించిన డిఎం హెచ్ఓ అప్పయ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేలేర్ వెటర్నల్ మార్పిడిటీ క్లినిక్ ను సందర్శించి, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కు ఎన్ని శాంపిల్స్ వెళుతున్నాయి, ఫార్మసీ, ఆస్పత్రి పరిసరాలను, ఓపిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామంలో ఫీవర్ సర్వే మరియు డ్రైడే కార్యక్రమ తీరును పరిశీలించారు, గ్రామపంచాయతీ సిబ్బంది వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చేస్తున్నటువంటి పరిసరాలను సందర్శించి దోమలు పుట్టకుండా పుట్టకుండా జాగ్రత్త పడాలని దోమల ద్వారా, ఈగల ద్వారా ఆహార పదార్థాల ద్వారా, వర్షాకాలమూలో వచ్చేటటువంటి వ్యాధులు నివారించడం ద్వారా ఆర్థికంగా లాభపడతారని ప్రజలకు సూచించారు, జబ్బు వచ్చినంక బాధపడడం కన్నా రాకుండా జాగ్రత్త పడటం చాలా మంచిదని, ఆసుపత్రిలో ఆసుపత్రి పరిసరాల్లో స్వచ్ఛతనం పచ్చదనం పాటించాలన్నారు. వీరితో పాటుగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ మేఘన, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సాయినీ వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి, వేలేరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, సిస్టర్లు కనుకమ్మ, ఆశా కార్యకర్తలు శోభ పద్మ పాల్గొన్నారు.

## రైల్వే బోగిలో గుర్తు తెలియని బాలుని శవం

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో గల క్లీనింగ్ యాడు నందు ఉన్న హడాప్స్ ఎక్స్ ప్రెస్ బోగిలను శుభ్ర పరుస్తున్న క్రమంలో వెనుక గల జనరల్ బోగీలో ఒక గుర్తు తెలియని బాలుని మృతదేహం గుర్తించినట్లు రైల్వే ఇన్స్పెక్టర్ నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం బాలుడి మెడలో ఒక పంచరంగుల దారంకు తాయత్తు, ఎడమ మోకాలు దగ్గర పుట్టుమచ్చ, రెండు కాళ్లకు రెండు మడమల దగ్గర రెండు నల్ల దారాలు కట్టి ఉన్నవి. బాలుడు గురించి ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్లు 8712658609, 8712576424 లను సంప్రదించాలని అని అన్నారు,



## మద్యం తాగి లారీ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష




**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

ఏటూరు నాగారం నిరంతర వాహన తనిఖీలో భాగంగా భారీ వాహనాలు నడుపుతున్న వారిని ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా తనిఖీల్లో భాగంగా TS07UE 1188 లారీ వెహికల్ డ్రైవర్ అతిగా మద్యం సేవించి ఉన్నదని గుర్తించిన పోలీసులు డ్రైవర్ అయినటువంటి రామావత్ శివనాయక్ %ూ/శీ% లాలు కు రెండు రోజులు జైలుకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ "ఇటీవల మద్యం తాగి లారీ నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్ను రిమాండ్ తరలించి జైలుకు పంపించడం జరిగిందని తెలియజేశారు. ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చేపల వేటకు వెళ్లి ప్రమాదాల బారినపడొద్దు**

**విపత్కర సమయాల్లో 100 కి డయల్ చేయాలి**

**ప్రజలకు పిలుపుచ్చిన ములుగు సి.ఐ దారం సురేష్**

**వెంకటాపూర్, జై భీమ్ న్యూస్**

వెంకటాపూర్ మండల ప్రజలు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ములుగు సి. ఐ దారం సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సి.ఐ దారం సురేష్ వెంకటాపూర్ మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వెంకటాపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే తప్ప బయటకి రాకూడదని సూచించారు. ముఖ్యంగా రైతులు పంట పొలాల వద్దకు వెళ్లిన సమయంలో చెట్ల కింద విద్యుత్ స్తంభాల కింద ఉండరాదని సూచించారు. పొలంలోని విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తడిచేతులతో విద్యుత్ తీగలను విద్యుత్ మోటార్లను తాకకూడదని అన్నారు. వాగులు వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని అన్నారు. చెరువులు కుంటలతో పాటు వాగులు వంకల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకూడదని అన్నారు. కురుస్తున్న వర్షాల వల్ల వాహనాలు పడిపోయే ప్రమాదం ఉందని, వాహనదారులు రహదారి వెంట వెళ్లేటప్పుడు నిదానంగా వెళ్లాలని సూచించారు. పిల్లలు యువకులు చెరువులు కుంటల వద్ద కు వెళ్లి సెల్ఫీలు, ఈతలు కొట్టకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని అన్నారు. విపత్కర సమయాల్లో ప్రజలు 100కి డయలు చేయడంతో పాటు అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం అందిస్తే సహాయక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.



## జంపన్న వాగు ఉధృతిని పరిశీలించిన ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ





**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

ఏటూరు నాగారం గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప గ్రామాలైన దొడ్ల, మల్యాల కొండాయి గ్రామాలను ఏటూరునాగారం ఏ ఎస్పి శివమ్ ఉపాధ్యాయ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న నాలుగైదు రోజులు కూడా భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా అత్యవసర పరిస్థితులు అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. కొండాయి మల్యాల గ్రామస్తులకి నిత్యవసర వస్తువులు తీసుకురావడానికి ఇతర శాఖల సహకారంతో జంపన్న వాగు పై రెండు బోట్లను సిద్ధం చేశామని తెలియజేశారు. అత్యవసర సమయాలలో ఏదైనా సహాయం కోరిన ఏటూరు నాగారం పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎటునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ రాజకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన పోలీసులు

**ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్**

ప్రధాన రహదారిపై ఈరోజు ఏటూరు నాగారం పోలీసులు గుంతలు పూడ్చి వేయడం జరిగింది. గత కొద్ది రోజులుగా ఐటీడీఏ క్యాంప్ కార్యాలయం వద్ద ఎటునాగారం మంగపేట ప్రధాన రహదారిపై గుంతలు ఉండడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఏటూరు నాగారం పోలీసులు గుర్తించి అట్టి గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు గోపి, అజయ్, మహేందర్, సతీష్‌లు పాల్గొన్నారు.





# ముంపు ప్రాంత ప్రజల అప్రమంతంగా ఉండాలి

**ఎవరు కూడాచేపల వేటకు వెళ్ళవద్దు**
**పస్రా ఎస్సై కమలాకర్**



**పస్రా. జై భీమ్ న్యూస్**

పస్రా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రహిస్తున్నాయని, గుండ్ల వాగు ప్రాజెక్టు లోకి 25 అడుగులు గల నీటి సామర్థ్యం కి ఇప్పటికే 24. 5 ఫీట్లు వరద నీరు వచ్చి చేరింది, ఇంక పై నుండి వరద నీరు వచ్చి మత్తడి పడే అవకాశం ఉంది . ప్రవాహం పెరుగుతుండడంతో ముంపు ప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి, ఎవరు కూడా చేపల వేట కి వెళ్ళద్దు, వర్షం తగ్గే వరకు పశువులని, మేకలని ఇంటి దగ్గరే మేపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి , అత్యవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి. ముంపు ప్రాంత ప్రజలు ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పస్రా పోలీస్ స్టేషన్ నంబర్స్ 8712670085, 8712670086 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని లేదా ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

# పబ్లిక్ హియరింగ్‌లో విద్యా కమిషన్ చైర్మన్ సభ్యులు






**వీసీలతో కలిసి పాల్గొన్న రిజిస్ట్రార్**
**సభ్యులు, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్**
**పబ్లిక్ హియరింగ్ కు హాజరైన సభ్యులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ శ్రీ అకునూరి మురళి (ఐఏఎస్), సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర రావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్ కాకతీయ విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, బోధనా, బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ బోధన సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అలుమ్ని, ఇతర స్టేక్‌హోల్డర్స్ పాల్గొన్నారు. పబ్లిక్ హియరింగ్ సందర్భంగా పాల్గొన్న వారు ఈ క్రింది అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. విశ్వవిద్యాలయ నిధుల కొరత, హాస్టల్ వసతుల లోపం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వేతన వ్యత్యాసాల తొలగింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, కెరీర్ కౌన్సిలింగ్ సెల్ ఏర్పాటు, లా కాలేజీలో మూట్ కోర్ట్ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు, బార్ కౌన్సిల్ నిబంధనల అమలు, అధ్యయన కేంద్రాల పునఃప్రారంభం, ఫీజుల నియంత్రణ, పి.జి. సెంటర్ల బలోపేతం, మహిళా కాలేజీలో టీచర్ నియామకానికి వయస్సు ప్రమాణాలు, నిరంతర సిలబస్ మార్పులు, జాబ్ చార్ట్, రెగ్యులర్ పిహెచ్.డి. ప్రవేశాల అమలు, ఇంటర్ యూనివర్సిటీ బదిలీలు, జాయింట్ రిజిస్ట్రార్, ఇతర సబ్, అసోసియేట్ రిజిస్ట్రార్ పోస్టుల ఏర్పాటు, మూడవ విడత పోస్టుల మంజూరు, బోధనేతర ఉద్యోగుల శిక్షణ కేంద్రం, సమాన పనికి సమాన వేతనం, పీఎఫ్/ఈఎస్ఐ అమలు, వసతి గృహాల అభివృద్ధి, విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి కొనసాగింపు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు అనేక సదుపాయాలను కోరుతున్నారని, నిధుల కొరత తీవ్రమైందని, రోజువారీ ఖర్చులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ మరియు పార్ట్‌టైమ్ ఉద్యోగులకు వేతనాల విషయంలో అసంతృప్తి ఉందన్నారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయంలోని విభాగాలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య, నిధుల రాబడి తదితర అంశాలను వివరించారు. కమిషన్ చైర్మన్ అకునూరి మురళి (ఐఏఎస్), సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర రావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్‌లను పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. కార్యక్రమాన్ని పలువురు వీక్షించారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్**
**సన్ ప్రీత్ సింగ్**

**నెక్కొండ. జై భీమ్ న్యూస్**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.



## గుడుంబా విక్రయాలపై పోలీసుల దాడి



**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్**

గుడుంబా తయారీ విక్రయం పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు ఈ క్రమంలో బట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ సునార్కని సత్యం సుధాకర్ సంతోష్ దుర్గం మహేందర్ ఆసరెల్లి రవిలపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు మీరు రోజువారిగా గుడుంబా కాస్తూ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు అనంతరం నిందితులను మండల తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే ఆరు నెలల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు వరకు జరిమానా విధించేలా బైండోవర్ పత్రాలు ఎమ్మార్వో సమర్పించామని తెలిపారు ఇందితుల నుంచి మంచి ప్రవర్తన కోసమే బైండోవర్ చేసినట్లు ఎస్సై వెంకటేష్ వెల్లడించారు.

## విద్యార్థులతో డాక్టర్ ఆర్.మేఘనా రావు, సంచాలకులు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

40 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు విజయవంతంగా పూర్తి చేసినట్టు విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ అండ్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్) సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు తెలిపారు, 40 రోజులల్లో వివిధ భాష నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ అందించినట్టు తెలిపారు, సెప్టెంబర్ మాసం లో మరియొక గ్రూప్ కు 40 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు తరగతులు నిర్వహిస్తామని వెల్లడించారు, కోర్స్ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్ అందించారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు




**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ సేవలు పొందండి సుధీర్ రాం నాథ్ కేకన్ ఐపిఎస్ ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు లు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**నర్సంపేట. జై భీమ్ న్యూస్**

నర్సంపేట పోలీసు స్టేషన్ లో పరిధిలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకి నర్సంపేట సిఐ రఘు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. మద్యం తాగి వాహనాలు నడపడం వలన జరిగే నష్టాలు, మరియు చట్ట పరంగా తీసుకొనే చర్యల గూర్చి వివరించడం జరిగింది. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తిస్కోబడతాయి అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎస్సై అరుణ్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కోతులతో ఊరంతా ఆగం ఆగం

**గ్రామాలలో పట్టణాలలో పట్టుకపోయినా మళ్లీ గ్రామానికి ఎలా వస్తున్నాయి**
**ఈ అవస్థలు ప్రజలకు తప్పవా**
**వీటికి పరిష్కార మార్గం లేదా..**
**అధికారులు స్పందించి కుక్కల- కోతుల నుండి ప్రజలకు రక్షించండని కోరుతున్న ప్రజలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలో పట్టణాలలో, గ్రామాలలో కోతులు, కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయన్నప్పుడు అధికారులకు చెప్పి ఈ కుక్కలను, కోతులను పట్టుకపోతున్నారు. కానీ మళ్లీ తిరిగి వారం రోజులు లోపే గ్రామంలో బీభత్సం సృష్టిస్తున్నాయి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు భయభ్రాంతులకు గురై పాఠశాలలకు వెళ్లే లంటే దారిన పోవాలంటేనే ఇండ్ల పైనుంచి చెట్లపై నుంచి పైకి దూకి గాయపరిచే అవకాశాలు ఉన్నాయి. గనుక గతంలో కొంతమంది పై దాడి చేశాయి ఇండ్లకు సంబంధించి కోతులు ఎగరడం వల్ల రేకులు పగిలిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అదే సమయంలో గ్రామ ప్రజలందరూ కార్పొరేటర్ తో పాటు కమిషనర్ తదితర అధికారులంతా ఈ కోతులు, కుక్కలు, పందులు వలన ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి కనుక వీటిని లేకుండా చేయాలని ప్రజలందరూ కోరుతున్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**





గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు సంబంధించి భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, జారీ సంబంధించిన వివరాలను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు ఆన్లైన్ లో నోటీసులు తయారు చేసి అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులు వంద శాతం డేటా ఎంట్రీ పూర్తికావాలన్నారు. గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీకి తగిన సిబ్బందిని కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు. రెవెన్యూ గ్రామాల వారిగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, నోటీసుల జారీ, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు బండి నాగేశ్వర్ రావు, చల్లా ప్రసాద్, బావుసింగ్, సురేష్ పాల్గొన్నారు.

# నమిండ్ల శ్రీనువాస్‌ను కలిసిన జై భీమ్ స్టేట్ బ్యూరో






**ఉపాధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా మర్యాదపూర్వక కలయిక.**
**టిపిసిసి ఉపాధ్యక్షులని అభినందించిన డాక్టర్ దేవరకొండ నగేష్.**
**రాజకీయ ముఖ్యంశాలపై చర్చించారు.**
**సంక్షేమ పథకాల అమలుపట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకమైన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నమిండ్ల శ్రీనివాసును జై భీమ్ పత్రిక స్టేట్ బ్యూరో డాక్టర్ దేవరకొండ నగేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.బాబాయ్ (శ్రీను) కొడుకు( నగేష్) మధ్య చాలా కాలం తర్వాత ఇరువురు మొట్టమొదటిసారి కలుసుకోవడంతో ఆసక్తికరమైన,రాజకీయపరమైన లోతైన అంశాల పట్ల చర్చ జరిగింది.యూనివర్సిటీ భూములు కబ్జాలు పెట్టిన భూకబ్జాదారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి రక్షిస్తున్నారని డాక్టర్ నగేష్ టీపిసీసీ ఉపాధ్యక్షునికి తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు రావాల్సిన పాత ఫీజుల బకాయిలు తెప్పించడం కోసం విద్యాశాఖ మంత్రితో చర్చించి సహాయపడాలని తెలిపారు.శాంతి భద్రతల రక్షణ విషయంలో భూకబ్జాదారులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సామాన్య పేద కుటుంబీకుల పట్ల కక్ష సాధింపులకు పాల్పడుతున్న పోలీస్ అధికారులపై ప్రత్యేక నజరు వేయాలని సూచించినట్లు తెలిపారు.రెవెన్యూ చట్టాలు కఠిన తరంచేసి రైతులకు మేలు జరిగే విధంగా దోహదపడాలని సూచించారు.శాంతి భద్రతల విషయంలో నాయకులకు ఒకరకంగా ప్రజలకు మరోరకంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని గుర్తుకు చేశారు.రానున్న కాలంలో మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రజాభివృద్ధిలో ప్రజలకు చేస్తున్న సేవ పట్ల జై భీమ్ సంస్థ యజమాని డాక్టర్ బరిగెల శివతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సహకరించే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ పత్రికా స్టేట్ బ్యూరో డాక్టర్ దేవరకొండ నగేష్ తో పాటు డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ నమిండ్ల మహేష్ కరుణాకర్ దేవ ప్రసాద్ యోగేశ్వర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఐపీఎస్

**వెంకటాపూర్. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ని వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిసరాలను వాటి పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు రిసెప్షన్ సెంటర్ పనితీరును రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారి నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని మాదకద్రవ్యాలకు బానిసైతే వారిని రిహాబిలిటే షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. యాక్సిడెంట్ మరియు తదితర కేసులో స్వాధీన





పరుచుకున్న వాహనాలను పరిశీలించి అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్ ములుగు సిఐ సురేష్ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సును పునరుద్ధరించాలి

**విద్యార్థుల సమయానికి బస్సులు నడిపించాలి**
**బిబిబిఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్, జై భీమ్ న్యూస్**

వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సులను పునర్ధరించాలని విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు గురువారం రోజున ఎంజీఎం ఎక్స్ రోడ్ వద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమయానుకూలంగా బస్సులు నడపాలని వలిగొండ నుండి చౌటుప్పల్ వచ్చే బస్సులను పునరుద్ధరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్రీ బస్సును పథకాన్ని ఎస్ఎఫ్ఐగా స్వాగతిస్తున్నాం నేలపట్ల కుంట్ల గూడెం సింగరాయ చెరువు మందల్లగూడెం తూర్పు గూడెం గ్రామాల నుండి చౌటుప్పల్ వరకు బస్సును నడపాలి, గతంలో చౌటుప్పల్ నుండి వలిగొండ వరకు బస్సులు వస్తున్న, ఇప్పుడు ఆ బస్సులను రావడం లేదు విద్యార్థులకు చదువుకు దూరంగా మారింది విద్యార్థులకు సమయానికి కాకుండా సమయానికి రాకుండా పాఠశాలకు కళాశాలకు వెళ్లడానికి ఆటంకంగా ఉన్నది సమయానుకూలంగా బస్సులు నడపాలి అదేవిధంగా గతంలో చౌటుప్పల్ నుండి వలిగొండకు బస్సులు ఉన్నాయో ఆ బస్సులను పునర్ధరించాలని, స్థానిక ఎమ్మెల్యే, బస్ డిపో మేనేజర్ గారు స్పందించి వలిగొండ నుండి చౌటుప్పల్ బస్సు పునర్ధరించాలని విద్యార్థుల సమయానుకూలంగా బస్సులను నడపాలని అదేవిధంగా విద్యార్థుల సంఖ్యలను బస్సుల సంఖ్యలను పెంచాలి పెంచినటువంటి బస్సు పాస్ ఫీజును తగ్గించాలని మహిళలకు ఏ విధంగా అయితే ఫ్రీ ఉందో కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఫ్రీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సులను పునర్ధరించాలని లేకుంటే డిపో ముందు విద్యార్థులు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని




హెచ్చరించడం జరుగుతుంది.ఇంకా ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం డివైఎఫ్ఐ నాయకులు వంశీ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కందటి ఓం సుందర్ రెడ్డి ఇట్టబోయిన శివ కొండే నవీన్ గొర్రె ప్రవీణ్ రెడ్డి గంగాదేవి శేఖర్ కొండే మణికంఠ బోరం శ్రీనివాస్ రెడ్డి గుత్తా మనోహర్ రెడ్డి చీమ కళ్ళ రాజు గంగాదేవి నరసింహ మంద లింగారెడ్డి కొండే మణిశంకర్ పులిపి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గుత్తా లింగారెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం తాళ్ళ సింగారం గ్రామంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి మామ గుత్తా లింగారెడ్డి మరణించగా తాళ్ల సింగారం చేరుకుని గుత్తా లింగారెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

**మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్**

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్):**

ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు-గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## టిడిపి అధ్యక్షుడు పల్లాకు ఊరట

**విశాఖలో భవన నిర్మాణ్యాల కూల్చివేతలో చర్యలు**
**ఆనాటి అధికారుల ఉల్లంఘనలపై సస్పెన్షన్లు**

**విశాఖపట్టణం,జూలై24(జై భీమ్ న్యూస్) :**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఊరట లభించింది. గాజువాక మెయిన్ రోడ్డులో కమర్షియల్ కాంప్లెక్స్ కూల్చివేతకు బాధ్యులపై వేటు పడింది. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ప్రత్యక్షంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో అప్పటి డిప్యూటీ- సిటీ ప్లానర్ నరేందర్ రెడ్డి, ప్లానింగ్ సూపర్ వైజర్ వరప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే భవన నిర్మాణాల కోసం పల్లా శ్రీనివాస్ అనుమతులు పొందారు. 2021 ఏప్రిల్ 25న అర్ధరాత్రి వేళ జీవీఎంసీ సిబ్బంది వెళ్లి భవనాన్ని కూల్చివేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలు పాటించకుండా వ్యవహరించారని కేసు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లా శ్రీనివాస్ కమర్షియల్ బిల్డింగ్ కూల్చివేత ఘటనపై విచారణ జరిగింది. ఏడాది తర్వాత రాజకీయ దురుద్దేశంతో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసినందుకు బాధ్యులైన అధికారులపై వేటు పడింది. అప్పటి జీవీఎంసీ కమిషనర్ సృజన కూడా బాధ్యవహించాల్సిందేనని పల్లా శ్రీనివాస రావు అన్నారు.

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

**న్యూఢిల్లీ,జూలై24(జై భీమ్ న్యూస్):**

బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్దంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు.

# ప్రజారక్షణకు కార్డన్ సర్చ్

**ప్రజలతో నేరుగా మమేకమైన పోలీస్ అధికారులు**
**నేరగాల్లను నియంత్రించేందుకే పోలీసుల ప్రయత్నం**
**అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం**
**అనుమానిత శక్తులను పట్టుకోవడానికి ఉపయోగకరం**
**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న రౌడీల భరతం పట్టడం**
**పోలీసుల పట్ల ప్రజలకు పూర్తిగా విశ్వాసాన్ని పెంచే కార్యక్రమం**

**నాచారం (జై భీమ్ న్యూస్)**

పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకంతో పాటు బలమైన విశ్వాసం పెంపొందించడానికి కార్ట్ న్ సర్చ్ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు పోలీసులపై బలమైన విశ్వాసం పెరుగుతుంది. ఉన్నతాధికారులంతా ఒకే చోట ఏకమై ప్రజలతో మాట్లాడుతూ పలు కాలనీలో అన్నిటిని సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించారు.ప్రజా రక్షణ కోసం పోలీసులు ఏ విధంగా పనిచేస్తున్నారో ప్రజల ముందు ప్రజలు చూస్తుండగా ప్రజారక్షణ కోసం పోలీస్ పాటుపాడుతూ ఉండడమే పోలీసుల గొప్పతనం.

**వివరాలను పరిశీలించగా.....**

సిపి రాచకొండ సూచనల మేరకు సీఐ రుద్వికుమార్ ఎస్సై వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్డెన్ సెర్చ్ లో ముఖ్యఅతిథిగా పీవీ పద్మజ ఐపీఎస్ మల్కాజిగిరి జోన్ పాల్గొని తన పర్యవేక్షణలో,నాచారం పోలీసులు ఈ కార్యక్రమాన్ని 18:00 గంటల నుండి 20.00 గంటల వరకు మల్లాపూర్‌లోని జేఎన్ ఎన్మూఆర్ఎమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డన్,సెర్చ్) నిర్వహించారు ఈ కార్యక్రమం లో



ఎన్.వెంకటరమణ అడిషనల్ డీసీపీ,మల్కాజిగిరి జోన్ ఎన్.నర్సింహారెడ్డి ఎస్ఓటి.మల్కాజిగిరి జోన్, ఎస్.చక్రపాణి,మల్కాజిగిరి డివిజన్ ఏసీపీ అంజయ్య ఏసిపి ఎస్ఓటి మల్కాజిగిరి సిసిఎస్ ,ట్రాఫిక్,సిఎస్డబ్ల్యూ ఏఆర్ స్పెషల్ పార్టీ వంటి ఇతర విభాగాలు పాల్గొన్నాయి. ఈ కార్డన్ సెర్చ్‌లో మొత్తం 212 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీ సమయంలో ఈ క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

1) మొత్తం రూ.81,500/- విలువైన మద్యం సీసాలు
2) మొత్తం రూ.2000/- విలువైన గుట్కా ప్యాకెట్లు
3) ద్విచక్ర వాహనాలు-30
4) త్రిచక్ర వాహనాలు-01
5) గ్యాస్ సిలిండర్లు-07

(6)పత్రాలు లేకుండా 6 అనుమానితులు 4 రౌడీ షీటర్లు అనుమానితులను తనిఖీ చేసి వారి ప్రస్తుత ప్రవర్తనను ధృవీకరించారు.మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సలహా ఇచ్చారు..

# బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

**సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం**
**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు**
**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు**

**హైదరాబాద్,జూలై24(జై భీమ్ న్యూస్): ?**

తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు-న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు- వృథా చేసినట్లు- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి-కై-నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

# మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

**ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి**
**సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం**

**విజయవాడ,జూలై24(జై భీమ్ న్యూస్):**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమిషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు- వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు- అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ- పేమెంట్లు- మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు- సీఎం చంద్రబాబుకు సూచించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల విమర్శించారు.

## పవన్‌కు సిఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

**అమరావతి,జూలై24(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను పవన్ కల్యాణ్ ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు . కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ- సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం



బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్

డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకుల్లో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.



# దాడిచేసిన వారిని వదలొద్దు

### రిసెప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన

మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు- తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు-. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

### ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు- సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా-టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

